శ్రీకృష్ణశతకము

గ్రంథకర్త:

సుబ్రహ్మణ్య భాగవతులు బి. ఏ.,

పబ్లిషర్సు:

సీతారాం అండ్ కో,

తెనాలి.

సర్వస్వామ్యసంకలితం] [వెల 0-1-6

శ్రీ కృష్ణ శతకము.

ఇది పూర్వపు కృష్ణశతకముకాదు. శ్రీ మహాభాగవతములో దశమస్కంధమునందుగల శ్రీ కృష్ణునిచరిత్రలోనియంశములు ఒక్కొకపద్యములో నొకయంశము వచ్చునట్లు బాలురకు, భక్తులకు, నుపయుక్తముగా వ్రాయబడిన చిన్నిపొత్తము. ఇకముందు కొద్దికాలములో నీపుస్తకము అర్థ తాత్పర్యములతోడను విశేషాంశములతోడను ప్రకటింపబడును.

సీతారాం అండ్ కో,

బుక్కు సెల్లర్సు,

తెనాలి.

శ్రీ కృష్ణ శతకము

గ్రంథకర్త:

సుబ్రహ్మణ్య భాగవతులు బి. ఏ.,

పబ్లిషర్సు:

సీతారాం అండ్ కో,

తెనాలి.

రైతు ముద్రాక్షరశాల, తెనాలి.

సర్వస్వామ్యసంకలితం]

[వెల 0-1-6

శ్రీకృష్ణ శతకము

శ్రీ వసుదేవుని కృపామున । దేవకిగర్భమున సకల •
దేవతలు వరుసతో । నీవే దిక్కని కొలువగ ।
నావిర్భవమైన దేవ • యచ్యుతకృష్ణా ॥ ౧ ॥

ఒకచోట జననమును వే । రొకచోటను పోషణంబు •
నొప్పగను యశో । దకు నందునకును ముద్దుల ।
సుకుమారుడవైన బాల • సుందర కృష్ణా ॥ ౨ ॥

అష్టమగర్భమువలనను । కష్టమ్ములు గలుగునంచు •
కంసుడు భీతిన్ । దుష్టుండై నీ యన్నల ।
కష్టాత్ముడు చంపె జాలి • గానక కృష్ణా ॥ ౩ ॥

చను బాలిచ్చెదనని పూ । తన నీ చెంతకును జేర •
దానియసురులన్ । చను బాలతోడ బీల్చిన ।
ఘనుడవు నీశక్తి వెన్న • గలమే కృష్ణా ॥ ౪ ॥

మూడు నెలల బాలుడవై । నాడల యాదవులు వింత •
పడగ పడకపై । నాడుచు పదమున శకటము ।
గూలంగాదన్ని ముద్దు • కొమరుడ కృష్ణా ॥ ౫ ॥

సుడిగాలి రూపమున నిను । వడి వడి గొనుచున్ వధింప •
వచ్చిన దనుజున్ । మెడ బిగియబట్టి నేలం ।
బడద్రోసి వధించు చిన్ని • పాపడ కృష్ణా ॥ ౬ ॥

బాలుడవై వ్రేపల్లెను । బాలురతో కలిసి మెలసి ॥
బహువిధముల నీ । వే లీల నాడుకొంటివి ।
ఆలీల లనంతములు మహా ॥ త్మా కృష్ణా ॥ ౭ ॥

నీపాపని దుండగముల । కోపగలేమమ్మ యనుచు ॥
గోపికలు చనగ । గోపికలు మొరలు పెట్టగ ।
నేపాపము నెరుగనటు న ॥ టింతువు కృష్ణా ॥ ౮ ॥

మన్ను దిన గని యశోదయు । అన్నా యిదియేమి యనుచు ॥
నాగ్రహపడగా । చిన్నారి మోము లోపల ।
నన్నిజగమ్ములను జూప ॥ వా శ్రీకృష్ణా ॥ ౯ ॥

అల్లరి బాలుడవనుచును । తల్లి నినుఁ ఱోల గట్టి ॥
దండించగ నా । తల్లి గనకుండ లాగుచు ।
చల్లగ మద్దులనుగూల్చు ॥ జాణవు కృష్ణా ॥ ౧౦ ॥

గోపకుమారులు క్రీపుల । మేపుచు యమునాతటమున ॥
మెలగెడు వేళఁ । క్రేపులలో క్రేపగు నొక ।
పాపపురక్కసుని గూల్చు ॥ బాలుడ కృష్ణా ॥ ౧౧ ॥

బక దైత్యుడు నిను మ్రింగగ । నకటా యని మిత్రులెల్ల ॥
నాక్రోశింపఁ । బకు మోము వెడలి వానిఁ ।
వికలాంగుని జేసి చంపు ॥ వీరుడ కృష్ణా ॥ ౧౨ ॥

తన యన్న బకుని జంపితి । వని పటురోషంబుతోన ॥
ఘనాసురుడంతఁ । పెనుబామై నిను నమ్మిన
జను[illegible]ంసింప వాని ॥ జంపవె కృష్ణా ॥ ౧౩ ॥

చిక్కములు చలిదిమూటలు । నక్కన గురువింద పేరు •
లమరు సఖులతో । చక్కగ వేణువునూదుచు ।
మక్కువ గోవులనుగాయు • మాధవ కృష్ణా ॥ ౧౪ ॥

నడుచుచు నాడుచు పాడుచు । వడి వడి దాగుచును వచ్చి •
పైనబడుచు సం । దడిజేయుచు చలిది భుజిం ।
చె బహువిధముల నెన్నదరమె • చిత్రము కృష్ణా ॥ ౧౫ ॥

చలుదుల సందడిలో లే । గల బాలుర కమలభవుడు •
గైకొనిదాచన్ । సలలితముగ నా రూప ।
మ్ములదాల్పవె బ్రహ్మవిన్న • పొగడగ కృష్ణా ॥ ౧౬ ॥

వనమున తాళఫలమ్ముల । ననువుగ భక్షింపగోరు •
యాదవులకు భీ । తిని గొలుపు ధేనుకాసురు ।
ననుచరులను గూల్చిబ్రోచు • హరి శ్రీ కృష్ణా ॥ ౧౭ ॥

కాళింది మడుగులోపల । వ్యాళంబందఱను గఱచి •
బాధలుపెట్టన్ । కాళియు పడగలపైన మ ।
హా లీలలనాడి బాధ • లణపవె కృష్ణా ॥ ౧౮ ॥

మడుగును వెడలెడు నినుగని । పడతులు గోపకులు చింత •
బాసిచనుచు నా । యడవిని కార్చిచ్చునబడి ।
మిడుతలవలెగుంద చిచ్చు • మ్రింగవె కృష్ణా ॥ ౧౯ ॥

చెలువలు జలకములాడగ । వలువలు గట్టుపయినుంచి •
వారిజోరగ నా । వలువలుగొని చెట్టెక్కిన ।
బలుకొంటె [illegible] • వత్సల కృష్ణా ॥ ౨౦ ॥

పొలముల గోవ్రలమేపుచు । నలసిన బాలురకు నన్న •
మడుగగ ముని భా । ర్యలు భక్ష్యభోజ్యములు పు ।
ష్కలముగ నర్పింపగొనవె • కరుణన్ కృష్ణా ॥ ౨౧ ॥

ప్రతియేట జరుగు నింద్రుని । క్రతువును మాన్పించి కొండ •
గట్టుకు పూజల్ । చతురత సలుపుచు నా ప ।
ర్వతమై విందారగించు • ప్రభుడవు కృష్ణా ॥ ౨౨ ॥

మండిపడుచు దేవేంద్రుడ । ఖండముగా జాళ్ళవాన •
కల్పించగ గో । మండలముగావ కేలను ।
కొండను గొడుగువలె నెత్తు • కుఱ్ఱవు కృష్ణా ॥ ౨౩ ॥

వరుణుని భృత్యుడు నందుని । వరుణపురమ్మునకు జేర్ప •
భక్తిగ పరమా । దరమున వదల్చి తండ్రికి ।
పరమపదముజూపు భక్త • పాలన కృష్ణా ॥ ౨౪ ॥

వెన్నెలలో మురళిని గొని । తిన్నగ నదికేగి యిసుక •
తిన్నెలమీదన్ । కన్నెలు గోవులు పాములు
పన్నుగ పరవశమునంద • పాడవె కృష్ణా ॥ ౨౫ ॥

భాసురముగ నా గోపవి । లాసవతులు నడుమ మండ •
లమ్ముగ నిలువన్ । వాసిగ పలురూపులతో ।
రాసక్రీడలచరించి • రంజిలు కృష్ణా ॥ ౨౬ ॥

సర్పమ్మొక్కటి నందుని । దర్పమ్మున మ్రింగ పాద •
తాడనమున కం । దర్పసమ దేహు జేయుచు ।
సర్పపు శాపమ్ము బాపు • సదయుడ కృష్ణా ॥ ౨౭ ॥

మురదళిని వినవచ్చెను సుం । దరులను గాని యక్రూరా కను ॥
తత్తరమున ను । త్తరదిశను జనగ నీవానిని ।
శిరమున-మణిలాగి ద్రుంచు ॥ జెట్టివి కృష్ణా ॥ ౨౮ ॥

గోవుల లేగల దఱుముచు । గోవృషదైత్యుంను మంద ॥
కుల వడి రాగా । నా వృషభాసురు కొమ్ముల ।
చేవంగొని నేలగొట్టు ॥ శ్రీహరి కృష్ణా ॥ ౨౯ ॥

కేశియనెడు నశ్వాసురు । నాశగొనుచు కంసుడంప ॥
నతిభీకరుడౌ । నాశత్రుని మాయలతో ।
కేశవ వాని మదమణచి ॥ గెడపవె కృష్ణా ॥ 30 ॥

ఆటలలో గోపకులను । పోటుతనమ్మున హరించి ॥
వ్యోమాసురుడా । చాటున గుహలో దాచిన ।
వాటముగా వాని ద్రుంచు ॥ వరదుడ కృష్ణా ॥ 3౧ ॥

నారదుని పలుకులను విని । క్రూరుండా కంసు డధిక ॥
కోపను తో న । క్రూరు ధనుర్యాగంబన ।
పేరట నినుబిల్వనంప ॥ వెడలవె కృష్ణా ॥ 3౨ ॥

యమునా నదిలోపల నీ । నిముమధ్యను నిన్ను గాంచి ॥
రథమున నీ రూ । పముగని యత్యంతానం ।
దము నక్రూరుండుగనడె ॥ ధన్యుడు కృష్ణా ॥ 33 ॥

పురకాంతలు నీ యందము । నరసి విరులవాననురియ ॥
నరుగుము మధురా । పురమున చాకలి యొద్దను ।
సురుచిర వస్త్రములగొనెదు ॥ శూరుడ కృష్ణా ॥ 3౪ ॥

వాయక సుదాముఁడొసఁగిన । నాయర్చన లంది కుబ్జ •
యనెడు త్రివక్రన్ । చే యెత్తిలాగి సుతనుం ।
జేయుచు చందనములందు • చెలువుఁడ కృష్ణా ॥ ౩౫ ॥

ధనువు నవలీల విఱిచితి । వనుచును నీపైన కువల •
యాపీడంబున్ । దనుజుఁడు పంపఁగ దంతము ।
లను బెఱికి వధించు వీర • లక్షణ కృష్ణా ॥ ౩౬ ॥

తల్లడమందుచు కంసుం । డుల్లంబున కలఁగ మల్ల •
యుద్ధమునందున్ । బల్లిదుల ముష్టికాదుల ।
మల్లవరుల ద్రుంచు గీర్తి • మండన కృష్ణా ॥ ౩౭ ॥

గరుడుఁడు పాము శిరంబును । కరము నొడుగ బట్టి యీడ్చు •
కరణిని కంసున్ । వరసింహాసనగతుఁన్ ।
బిరబిరలాగి తెగటార్చు • వెన్నుఁడ కృష్ణా ॥ ౩౮ ॥

నిను హింసించిన రాక్షస । జనులకు నైక్యంబుగలిగె •
సర్వము నీకే । యనువుగ నిచ్చిన గోపాం ।
గనలకు నీవేమి యొసఁగ • గలిగితి కృష్ణా ॥ ౩౯ ॥

కసుచింతించెను కంసుని । పడతులనోదార్చి చెఱల
బడిన పితరుఁలన్ । విడిపించి యుగ్రసేనుని ।
పుడమికి పట్టమ్ముగట్టు • పుణ్యుఁడ కృష్ణా ॥ ౪౦ ॥

గురువుల కెల్లను గురువై । వరమొడు నీవొక్క విప్రు •
నర్యుని యింటన్ । గురుశిష్యన్యాయముతో ।
గురుమతి విద్యలను నేర్చు • కొంటివి కృష్ణా ॥ ౪౧ ॥

గురుదక్షిణకొఱకై సా | గరమున నా పంచజనుని •
కాయమునంతున్ | వరశంఖముగైకొని యను |
పురి గురుసుతు దెచ్చియిచ్చు • ప్రోడవు కృష్ణా ॥ ౪౨ ॥

తన సుతలు కంసు భార్యలు | తను ప్రేరణజేయ సప్త •
దశవారంబుల్ | నినుబాధించు జరాసం |
ధుని యుద్ధమునందు పాఱ • ద్రోలవె కృష్ణా ॥ ౪౩ ॥

జవమున మధురాపురిపై | యవనజరాసంధులిరువు •
రరిగెదరని యా | దవులను రక్షింపగ ద్వా |
రవతిని మున్నీటగట్టు • రక్షక కృష్ణా ॥ ౪౪ ॥

చలమున నీ వెంబడిబడి | యలయక పరుగెత్తుకాల •
యవనుని గుహలో | పల ముచికుందుని కనుమం |
టలపాలొనరించు లోక • నాయక కృష్ణా ॥ ౪౫ ॥

సిద్ధ్యనభాగ్యముకై | సాదరముగ నిద్రజెందు •
నా ముచికుందున్ | నీ దివ్యరూపదర్శన |
మోదంబున దేల్చు భక్త • పూజిత కృష్ణా ॥ ౪౬ ॥

బల [illegible]డు నీవును మా | బలదర్పములుడిగి చన ప్ర •
వర్షణగిరిపై | నలు దెసల మగధు డగ్నిని |
నెలకొల్పిన దూకిపఱచు • నిపుణుడ కృష్ణా ॥ ౪౭ ॥

శిశుపాలున కిచ్చెదరని | విశదమ్ముగ దెలిసి యొక్క •
విప్రుని బంపన్ | దిశల యశము నిండగ నీ |
వశమున రుక్మిణిని గొనెదు • ప్రభుడవు కృష్ణా ॥ ౪౮ ॥

దక్షుఁడవై రాజేంద్రులు । వీక్షింపగ భీష్మసుతను •
వేగమె దయతో । రాక్షసవివాహమునఁగొను ।
సాక్షాద్విష్ణుడవు దేవ • సన్నుత కృష్ణా ॥ ౪౯ ॥

సరివాడవుగావని నిను । విరసమ్ముగ రుక్మిదాక •
వీరుఁడవై పో । దరి పార్థింపగ వానిని ।
శరము విరూపునిగజేసి • కాచెదు కృష్ణా ॥ ౫౦ ॥

పురుటింటి బాలుగాని శం । బరుడు సముద్రమున వేయ •
మత్స్యము మ్రింగన్ । దొరికి పెఱిగి యా శంబరు ।
బరిమార్చినమరుని గన్న • వాడవు కృష్ణా ॥ ౫౧ ॥

మణికై వచ్చిన యపనిం । దను బాపగ జాంబవంతు •
దర్పమడచి యా । మణియును నిరువురు కన్యా ।
మణులను గైకొన్న మేటి • మగడవు కృష్ణా ॥ ౫౨ ॥

పుత్రిక నొసంగ లేదని । సత్రాజిత్తు గొంతుగోసి •
చనుచున్ మణినిన్ । మిత్రునికిడు శతధన్వన ।
పాత్రుని దెగటార్చి మణిని • బడసిన కృష్ణా ॥ ౫౩ ॥

కాళిందీజలములలో । కాలాత్మకుడైన సూర్య •
కన్యకయగు నా । కాళింది తపముజేయఁగ ।
నా లలితాంగిన్వరించు • యదువర కృష్ణా ॥ ౫౪ ॥

వృషభమ్ముల నేడింటిని । విషమస్థలమందు ఘనులు •
వేసుకగన పౌ । రుషమున బంధించిన యదు ।
వృషభుండవు నాగ్నజితికి • ప్రియుడవు కృష్ణా ॥ ౫౫ ॥

శ్రీ రుక్మిణి జాంబవతియు । వీరయువతి సత్య మిత్ర •
విందా భద్రల్ । కాళింది నాగ్నజితియును ।
వారలు లక్షణయు నష్ట • భార్యలు కృష్ణా ॥ ౫౬ ॥

సురకంటకుఁడగు నరకుని । దురమున బరిమార్చి సత్య •
తోఁగూడి యటఁగ । తరుణుల బదాఱువేలను ।
పరిణయమగు సర్వలోక • భర్తవు కృష్ణా ॥ ౫౭ ॥

పురమునకు మరలివచ్చును । సురపతితోఁ బోరి గెలిచి •
సుందరతరమగు । వరపారిజాత తరువును ।
గరుడునిపై బెట్టి తెచ్చు • ఘనుడవు కృష్ణా ॥ ౫౮ ॥

నారదుని వాక్యములు విని । ధీరుఁడు ధర్మజునిచేత •
దివ్యమహిమతో । నారాజసూయముఖ ము ।
వ్వారిగ జేయించు యోగి • వందిత కృష్ణా ॥ ౫౯ ॥

బలిమి జరాసంధుని న । చ్చెలులై యొకరొకరికొఱకు •
ప్రాణములైన । నిడిచెదు హంసడిభకులఁగ ॥
బలునేర్పున ద్రుంచు లోక • పాలక కృష్ణా ॥ ౬౦ ॥

కపట బ్రాహ్మణులై చని । విపులాహవభిక్ష వేడి •
భీమునిచే మీ । కపకారి మాగధుని జగ ।
దుపకారముగా వధించు • యోగ్యుడ కృష్ణా ॥ ౬౧ ॥

అలమాగధుండు భైరవ । బలికై కారాగృహముల •
జడ వేసిన రా । జుల విడుదలజేయుచు వా ।
రలచే ప్రార్థనములంది • గ్రాలెదు కృష్ణా ॥ ౬౨ ॥

తొలుతన్ పూజలనందగ | కులగోత్రము లేని వెట్టి •
గొల్లడనుచు న్ | వలదనిన తిట్టు చైద్యుని |
తల చక్రంబున వాటించు • దక్షుడ కృష్ణా ॥ ౬౩ ॥

యతి వేషంబున వచ్చిన | నతిసుందరు డర్జునునకు •
ననుజ సుభద్రా | సతి పరిచర్యకు నిలుపుచు |
నతనికి పరిణయము జేయు • హరి శ్రీ కృష్ణా ॥ ౬౪ ॥

అనలునిచేతను ఖాండవ | వనమును భక్షింపజేయు •
వరుణునిచే న | ర్జునునకు చాపము రథమును |
ఘనచక్రము గదయు నీకు • గైకొను కృష్ణా ॥ ౬౫ ॥

మయుడగ్నిని బడకుండగ | దయతో నర్జునుడు ప్రాణ •
దానము జేయన్ | మయుచే సభ చేయించి వి |
జయునకు సభతోడ జయము • సంగడు కృష్ణా ॥ ౬౬ ॥

సభలోన ధర్మతనయుని | విభవంబు నసూయతోడ •
వీక్షించు కురు | ప్రభుని నగుబాటుచే నా ॥
సభ రణబీజముగ నాటు • చతురుడ కృష్ణా ॥ ౬౭ ॥

హా కృష్ణా! యదునందన | నాకెవ్వరు దిక్కు లేరు •
ననుగావుమనన్ | కోకల నక్షయముగ నీ |
వా కృష్ణకు నొసగి బ్రోవ • వా శ్రీ కృష్ణా ॥ ౬౮ ॥

కౌరవులకు పాండవులకు | వైరమ్ములు మాన్పి • స్నేహ
భావము గలుగన్ | పోరువలదని సుయోధను |
వారింపగ జూచురాయ • బారివి కృష్ణా ॥ ౬౯ ॥

చేతులచాపము జాఱఁగ । భీతింగొను నర్జునునకు ।
ప్రియమున భగవ । ద్గీతల నుపదేశించిన ।
నేతవు గద విశ్వరూప • నిలయుఁడ కృష్ణా ॥ ౨౦ ॥

కురుపతి సుయోధనునకు న । పరిమితమగు సైన్యమొసఁగి •
స్వయముఁగ । నీవే నరునకు నరదము గడపుచు ।
సరగున జయ మొసఁగు పార్థ • సారథి కృష్ణా ॥ ౨౧ ॥

అభిమన్యుఁ మేనల్లుని । నభిమానము కింతలేక •
యనిలోన కురు । ప్రభువులచే జంపించిన ।
విభుఁడవు సర్వేశ వేద । వేద్యా కృష్ణా ॥ ౨౨ ॥

చక్రంబు పూననను చు న । వక్రగతి ప్రతిజ్ఞ జేసి •
పార్థుని పైకిన్ । విక్రమమున భీష్ముఁడు చన ।
చక్రము చక్రమని యఱచు • సదయుఁడ కృష్ణా ॥ ౨౩ ॥

ఉత్తర గర్భము లోపల । తత్తరమున బాణశిఖల •
దగ్ధుఁడగు పరీ । క్షిత్తును గదచేఁగాచిన ।
యుత్తమచరితుఁడవు ప్రణుత • యోగివి కృష్ణా ॥ ౨౪ ॥

నరునకు సారథివై యా । నరవరు కొడుకునకు ప్రాణ •
నాశకరుఁడవై । నరు పౌత్రుఁడగు పరీక్షి ।
న్నరపతి రక్షించు నంద • నందన కృష్ణా ॥ ౨౫ ॥

శరతల్పమందు నీ పద । సరసిజములు మదిని నిల్పి •
సంకల్పాదుల్ । స్థిరుఁడై విడిచిన భీష్ముని ।
కరయఁగ మోక్షపదమిడవె • యవ్యయ కృష్ణా ॥ ౨౬ ॥

కేళీగృహమున రుక్మిణి । జాలక విరహోత్కళాంగి •
సతి ధరఁబొరలన్ । వాలిన కరుణాళుఁడవై
జాలింగొని మూర్ఛఁ దేర్చు • సరసుఁడ కృష్ణా ॥ ౨౭ ॥

తన కూతురు గూడిన నీ । మనుమని పాశములఁగట్టి •
మందిరమును గా । వను శివుని నిల్పుకొను బా
ణుని గర్వమడంచు శంభు • నుతుఁడవు కృష్ణా ॥ ౨౮ ॥

మును దానంబిచ్చిన గో । వును మరల నొసంగ నూప •
మానఁబడి పాపం । బున నూసరవెల్లిగ నుం ।
డిన నృగునకు మోక్షమిచ్చు • నేర్పరి కృష్ణా ॥ ౨౯ ॥

తన పేరును తన లక్షణ । మును దాల్చితివనుచు పంత
మున గద చక్రం । బును దాల్చి వడిగ నీపై ।
జను పౌండ్రక వాసుదేవు • జంపవె కృష్ణా ॥ ౩౦ ॥

జనకుని వధియించిన నా । తని సుతుఁడు సుదక్షిణుండు •
దర్పంబున కృ । త్యను బంపఁగ చక్రంబున ।
ఘనమగు మంటలను దాని • గాల్పవె కృష్ణా ॥ ౩౧ ॥

హరుని కృపవలన సాల్వుఁడు । వర మాత్మ విమానమొకటి •
బడసి యనీకతోఁ । నగుదేర సౌభకముతోఁ ।
నగిపిరుఁ శాంబుగర్వ • మడచిన కృష్ణా ॥ ౩౨ ॥

చెలఁగు పౌండ్రక సాల్వ । దుంతకును తర్పణముఁగొనఁగి •
శౌరపుటలుకన్ । కలహించు దంతవక్త్రుని ।
బలిమిన్ వధియించు చక్రి • పాణివి కృష్ణా ॥ ౩౩ ॥

షోడశ సహస్ర భార్యల । గూడిన నీ మహిమ తెలిసి •
  కొను కోరికతో । నాడుచు నీ చరితంబుల ।
పాడుచు నారదుడు తుష్టి • బడయడె కృష్ణా ॥ ౨౪ ॥

కడుపేద విప్రుఁ డొసఁగిన । ముడిచిన యటుకులను జూచి •
  మోదముతోడన్ । పిడికెడు తిని వానికి తృ ।
ప్తుడవై సంపదల నొసగు • మోహన కృష్ణా ॥ ౨౫ ॥

గ్రహణంబునాడు భార్యా । సహితుడవై తీర్థమునకు •
  స్నానము జేయన్ । మహితాత్ములు రాజులు నీ
మహిమలు గొనియాడ వెలయు । మాధవ కృష్ణా ॥ ౨౬ ॥

గురుసుతుని దెచ్చియిచ్చిన । తెరగున నీ తల్లి కోర్కె •
  దీర్పగ బలి మం । దిరమున మృతులైన సహో ।
దరులంగొని వచ్చియిచ్చు • దాతవు కృష్ణా ॥ ౨౭ ॥

మునిగణములు నినుగొల్వగ । జని మిథిలాపురమునందు •
  సత్కారములన్ । గొని భూపతికిని విప్రున ।
కును సుజ్ఞానము నొసంగు • గురుడవు కృష్ణా ॥ ౨౮ ॥

శిరమంట భస్మమగునని ! వరమిచ్చిన శివుని వెంట •
  బడి కనుగొనగా । పరుగెత్తు వృకుని కడు నే ।
ర్పరివై సమయించు సాధు • వత్సల కృష్ణా ॥ ౨౯ ॥

తనవారు వీరు పరులని । యణుమాత్రము భేదమైన •
  యమరదు నీకున్ । గనుకనె నీ యాదవకుల ।
మునకును కల్పించినావు • ముసలము కృష్ణా ॥ ౩౦ ॥

యాదవుల మద్యజనితో | న్మాదులను ప్రభాసమందు ♦
మసలెడివారిన్ | వాదములాడుచు చావగ |
మోదుకొనంజేయు దేవ • మధుసూదన కృష్ణా ॥ ౯౧ ॥

చరణంబు మీద వేరొక | చరణము నిల్పుచు కదల్ప ♦
సమయమునందున్ | బరువడి కిరాతు డొక్కడు |
శరమేయగ తనువుబాసి - చను శ్రీ కృష్ణా ॥ ౯౨ ॥

నినుగాంచి వగచు బోయకు | వెనుకటి కర్మంబు దాట ♦
వీలు గలుగునా | యని పలికితి వచ్యుతునకు |
వెనుకటి కర్మంబు నీకు • వెలయునె కృష్ణా ॥ ౯౩ ॥

ఈ యుర్విబాసి చనునెడ | నా యుద్ధవు డడుగనిన్ను ♦
నతిహర్షముతో | శ్రీయుతమగు పరమార్థము |
నాయనఘున కొసగి చనవె • యవ్యయ కృష్ణా ॥ ౯౪ ॥

శుకుడు పరతత్వమగు నీ | యకలంకంబైన చరిత ♦
మంతయు దెలుపన్ | ప్రకటయశుడు పుణ్యాకరుం |
భకుడు పరీక్షిత్తు ముక్తి • బడయడె కృష్ణా ॥ ౯౫ ॥

ఏదినమున నవతారము | మేదినిపై మానదలచి ♦
మేను విడిచినా | వాదినము కలియుగంబున |
కాదిగ ప్రారంభమయ్యె • నచ్యుత కృష్ణా ॥ ౯౬ ॥

గాండివము చేతనుండియు | చండ భుజపరాక్రమంబు ♦
చాల గలిగియున్ | దండిసహాయుడవగు నీ
వుండమి నరుడేమిచేయ • నోపడు కృష్ణా ॥ ౯౭ ॥

అవని పరునింట బ్రిదుకుట । యువన జరాసుతులకోడి •
యబ్ధిని భీతిఁ । నివసించుట రెండును ను ।
ద్ధవు డతిదుఃఖంబుతోడ • దలచును కృష్ణా ॥ ౯౮ ॥

జలధికి చేరువ తనువును । విడిచిన క్షేత్రంబు సకల •
విశ్వమునందుఁ । పలువురు యాత్రలు జేయఁగ
నలఘు జగన్నాథమగుచు • నలరెను కృష్ణా ॥ ౯౯ ॥

కొందఱు పగచేతను మఱి । కొందఱు మోహంబుచేత •
కొందఱు భీతిఁ । కొందఱు ప్రేమను నిను మఱి
కొందఱు సద్భక్తి కలిసి • కొందురు కృష్ణా ॥ ౧౦౦ ॥

ముల్లుగొని ముల్లు దీయుచు । చల్లగ రెంటిని త్యజించు •
చందమున భువిఁ । కల్ల తనువుగొని యసురుల ।
కల్లరుల వధించు నిన్నె • కారుడ కృష్ణా ॥ ౧౦౧ ॥

క్రూరులగు దుష్టరాక్షస । వీరుల సృజియింపనేల •
పృథివీస్థలిపై । భారము మాన్పుటకై యువ ।
తారము నెత్తఁగనేల • తెలుపగ కృష్ణా ॥ ౧౦౨ ॥

నామము రూపము కర్మము । లేమాత్రము లేని నీకు •
నీశునకు భువిఁ । నామము రూపము కర్మము ।
లేమిట గలుగంగవలసె • నెఱుగము కృష్ణా ॥ ౧౦౩ ॥

హరియనుచును నినుకొందఱు । హరుడనుచుఁ మఱియుకొంద •
ఱారాధింతురుగ । కరుణించి జన్మ కర్మల ।
హరియింపు మెవండవైన • నగయోగా కృష్ణా ॥ ౧౦౪ ॥

క్రమమున నెగడుచు నాహా । శమ దూరము పక్షి తెలియ •
జాలని గతి నీ । కమనీయ లీలలను స ।
ర్వము తెలియఁగ నెవ్వఁడోపు • భవహర కృష్ణా ॥ ౧౦౫ ॥

ధరణిపయి కాలుజాఱిన ! ధరణియె చేయూతయగు వి •
ధంబున నీకుఁ । జేర మపరాధ మొనర్చిన ।
నరునకు శరణంబు నీవె • నాకుఁ గృష్ణా ॥ ౧౦౬ ॥

ఘననీలకాంతి కౌస్తుభ । మును పింఛము వాణిముత్తె •
మును కస్తురి మో । విని వేణువాద్యనాదము
కనుమూసిన విచ్చినపుడు । కనబడు కృష్ణా ॥ ౧౦౭ ॥

అష్టోత్తరశతకందము లిష్టమ్ముగ నీ పదముల •
కిదె యర్పింతుఁ । సృష్టి స్థితి లయకర నా ।
కష్టమ్ములు మాన్పి నన్నుఁ • గైకొను కృష్ణా ॥ ౧౦౮ ॥

కృష్ణ నీ పదపంకజంబను పంజరంబును నేఁడె । నా
మానసంబను । రాజహంసంబు చేరుఁగాక ప్రాణముల్
తల్లిపోయెడువేళ శ్లేష్మము వాత పైత్యము లడ్డమై
గొంతు జుట్టుకొనంగ నీ స్మరణంబు నాకెటు లభ్యమా?

శ్రీ కృష్ణ శతకము సంపూర్ణము.

శ్రీ గోపాలకృష్ణ పరబ్రహ్మణే నమః

శ్రీ కృష్ణ [illegible]

SL No. 612

13573